## సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 20/ 18-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : Sircilla polyester cloth manufacturers welfare association.

విషయము : విద్యుత్ టారిఫ్ కుటీర పరిశ్రమలో లోడు 4వ కేటగిరిలో 10 హెచ్.పి.ల సబ్సిడి క్రింద పవర్లూమ్స్ ఉండెను. ఇట్టి దానిని చేనేత & పవర్లూమ్లు గురించి విద్యుత్ సబ్సిడిని కుటీర పరిశ్రమల కిందనే 30-35 హెచ్.పి. ల వరకు పెంచుట గురించి.

సమస్య - సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| | మా మనవి ఏమనగా, మేము సిరిసిల్ల పద్మశాలి కులమునకు చెందిన వారము. మా యొక్క జీవనోపాధి కడు పేదరికంలో నడుస్తున్నది. సిరిసిల్ల పట్టణములో 1999 నుండి 2001 వరకు 320 మంది చేనేత, పవర్‌లూం కార్మికులు ఆకలి చావులతో చనిపోయినారు. అప్పటి పరిస్థితుల ప్రభావం దృష్ట్యా పోలీసు డిపార్టుమెంటు వారు ఆకలి చావులు వద్దని ఎన్నో వాల్ పేయింటింగ్స్ వేసినారు. అప్పటి ప్రభుత్వం స్పందించి చేనేత-పవర్ లూం కార్మికులకు కుటీర పరిశ్రమల క్రింద 4వ కేటగిరి క్రింద 5 హెచ్.పి. లకు విద్యుత్ సబ్సిడి ఇచ్చినారు. ఆ తర్వాత కాలక్రమేణ 2013-14 సంవత్సరములో కుటిర పరిశ్రమల క్రింద 4వ కెటాగిరిలో 10 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడిని పెంచినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలక్రమేణ సగటు మనిషి యొక్క జీవన ప్రమాణాలు మారుతున్నాయి కనుక అట్టి 10 హెచ్.పి.ల విద్యుత్ సబ్సిడి సరిపోవడం లేదు. చేనేత పవర్లూం పై ఆధారపడి జీవిస్తున్న కార్మిక వర్గం జీవనం కొనసాగించుటానికి చాలా ఇబ్బంది అవుతుంది. కావున సహృదయలైన మీరు కార్మిక వర్గం యొక్క సాధక భాదకాలను అర్థం చేసుకొని, మారుతున్న పరిస్థితులను గమనించి, 30-35 హెచ్.పి.ల వరకు 4వ కేటగిరి క్రింద చేనేత-పరవ్లూం (కుటీర పరిశ్రమ) క్రింద విద్యుత్ సబ్సిడిని కొనసాగించాలని మా యొక్క ప్రార్థన.సిరిసిల్లలో 1524 కుటుంబాలు దాదాపు 10 వేల పవర్లూం చేనేత కార్మికులు వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వ్యవసాయం తర్వాత అధిక మొత్తం విద్యుత్ పై ఆధారపడిన రంగం ఏదైనా ఉందంటే, అది చేనేత-పవర్లూం రంగమే. రైతుల తర్వాత చాలా ఇబ్బందులున్న మా చేనేత-పవర్ లూం రంగానికి చాలా ఇబ్బందులున్నాయి. కనుక మాకు మంచి మనసుతో ఆలోచించి, మాకు తగు న్యాయం చేయగలరని మా యొక్క ప్రార్థన.మా యొక్క వ్యాపారం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నెల ఒక్కంటికి 6,50,00,000/- రూ॥ల వరకు | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు  ప్రతి సంవత్సరం విద్యుత్ రిటైల్ సరఫరా ధరలు మరియు దానికి సంబంధించిన కేటగిరీల వారిగా నియమ నిబంధనలు జారీ చేయుదురు అట్టి నియమ నిబంధనల  ప్రకారం విద్యుత్ వినియోగదారులకు సర్వీసులు కేటాయించడం జరుగుతుంది. ఇట్టి విషయంలో తదుపరి గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ఏమైనా ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాల ప్రకారం  4వ కేటగిరికి సంబంధించిన లోడు పరిమితిని పెంచుతూ ఆదేశాలు జారీ చేసినచో , అట్టి ఆదేశాలు అమలుచేస్తాం. |

| | | |
|---|---|---|
| | జి.ఎస్.టి. చెల్లిస్తున్నాము.మా యొక్క వ్యాపార పరిస్థితులు బాగు లేనందున మా యొక్క పవర్లూం విభాగానికి ప్రత్యేకమైన కేటగిరి క్రింద 30 నుండి 35 హెచ్.పి.ల కరంటు సబ్సిడితో కూడిన విద్యుత్ కేటాయించ గలరని మా యొక్క మనవి. | |

పరిపాలనా సంచాలకులు 19/10/24

సెస్ లి॥ సిరిసిల్ల